

## మిథునం

మృగశిర 3,4 పాదాలు, ఆరుద్ర,
పునర్వసు 1,2,3 పాదాలు
**ఆదాయం: 14 వ్యయం: 2**
**రాజపూజ్యం: 4 అవమానం: 3**

**చైత్రం:** ఈ నెలలో మిశ్రమ ఫలితాలు ఉంటాయి. వ్యాపారం అనుకూలిస్తుంది. వాహనం కొనుగోలు చేస్తారు. ప్రయాణాలు కలిసి వస్తాయి. చిన్ననాటి స్నేహితులను కలుసుకుంటారు.

**వైశాఖం:** ఆరోగ్యంగా ఉంటారు. వృత్తి, వ్యాపారాలు అనుకూలంగా ఉంటాయి. ఆదాయంపై మనసు నిలుపుతారు. జీవిత భాగస్వామితో సంతోషంగా ఉంటారు. శుభకార్యాలకు హాజరవుతారు.

**జ్యేష్ఠం:** ఈ నెలలో గ్రహస్థితి మిశ్రమం. అన్ని విషయాలలో జాగ్రత్తగా నిర్ణయాలు తీసుకోవాలి. సహోద్యోగులతో మనస్పర్థలు తలెత్తుతాయి. ఉద్యోగులకు స్థాన చలన సూచన. బంధువర్గంతో కలహ సూచన.

**ఆషాఢం:** ఈ నెలలో గ్రహస్థితి అనుకూలంగా ఉంటుంది. ఆర్థికంగా నిలదొక్కుకుంటారు. రావలసిన డబ్బు చేతికి అందుతుంది. సంయమనంతో నిర్ణయాలు తీసుకుంటారు.

**శ్రావణం:** రావలసిన డబ్బు చేతికి అందుతుంది. ఆదాయం స్థిరంగా ఉంటూ, క్రమేపీ పెరుగుతుంది. వివాహాది శుభకార్యాలు, గృహ నిర్మాణ పనులు చేపడతారు. ప్రయాణాల వల్ల కార్యసిద్ధి ఉంటుంది.

**భాద్రపదం:** ఈ మాసంలో మిశ్రమ ఫలితాలు ఉంటాయి. చేపట్టిన పనులలో శ్రద్ధ కనబరుస్తారు. ఆరోగ్యంపై శ్రద్ధ చూపుతారు. అనవసర చర్చల మూలంగా ఇబ్బందులు ఏర్పడతాయి. ఆస్తి తగాదాలు ముదురుతాయి.

**ఆశ్వయుజం:** ఆరోగ్యం విషయంలో జాగ్రత్త వహించాలి. తలపెట్టిన పనులు ఏకాగ్రతతో పూర్తిచేస్తారు. సమయానుకూలంగా నిర్ణయాలు తీసుకోవాలి. ఖర్చుల నియంత్రణ అవసరం.

**కార్తికం:** విద్యార్థులు చదువులో రాణిస్తారు. వృత్తి, వ్యాపారాలు లాభసాటిగా కొనసాగుతాయి. రావలసిన డబ్బు చేతికి అందుతుంది. అయితే, ఖర్చులు కూడా పెరుగుతాయి. కొత్త వ్యక్తులను గుడ్డిగా నమ్మకండి.

**మార్గశిరం:** ఉత్సాహంతో పనులు చేస్తారు. రావలసిన డబ్బు చేతికి అందుతుంది. ప్రారంభించిన పనులు సకాలంలో పూర్తిచేస్తారు. కొత్త పరిచయాలతో పనులు నెరవేరుతాయి. దేవతా, గురుభక్తి పెరుగుతుంది.

**పుష్యం:** ఈ నెల అనుకూలంగా ఉంటుంది. వృత్తి, వ్యాపారాలు సంతృప్తిగా కొనసాగుతాయి. రావలసిన డబ్బు చేతికి అందుతుంది. సంయమనంతో నిర్ణయాలు తీసుకోవడం అవసరం.

**మాఘం:** పాత బాకీలు వసూలు అవుతాయి. ఆదాయం క్రమేపీ పెరుగుతుంది. ఆరోగ్యంగా ఉంటూ, ఉత్సాహంతో పనులు చేస్తారు. సరైన సమయంలో నిర్ణయాలు తీసుకుంటారు.

**ఫాల్గుణం:** అనుకోని ఖర్చులు ముందుకు వస్తాయి. భూ లావాదేవీల్లో ఇబ్బందులు ఎదురవుతాయి. దూర ప్రయాణాలు వాయిదా వేసుకోవడం మంచిది. పెద్దల సలహాలు పాటించండి.



## కర్కాటకం

పునర్వసు 4వ పాదం, పుష్యమి, ఆశ్లేష
**ఆదాయం: 8 వ్యయం: 2**
**రాజపూజ్యం: 7 అవమానం: 3**

**చైత్రం:** కుటుంబంతో కాలం సంతోషంగా గడుపుతారు. పిల్లల విషయంలో అనుకూల పరిస్థితులు ఉంటాయి. ఆరోగ్యంగా ఉంటారు. సంయమనంతో పనులు పూర్తిచేస్తారు. ప్రయాణాలు అనుకూలిస్తాయి.

**వైశాఖం:** బరువు, బాధ్యతలు పెరుగుతాయి. ఆదాయం స్థిరంగా ఉంటుంది. ఆరోగ్యం విషయంలో జాగ్రత్త అవసరం. నెల చివరిలో ఊహించని విధంగా లబ్ధి చేకూరుతుంది. పెద్దల సలహాలు పాటించండి.

**జ్యేష్ఠం:** విద్యార్థులకు అనుకూల సమయం. పోటీ పరీక్షల్లో విజయం సాధిస్తారు. ఉద్యోగులకు మిశ్రమ వాతావరణం. ప్రారంభించిన పనులు నిదానంగా సాగుతాయి. బంధువులతో చిన్నపాటి వివాదాలు ఉంటాయి.

**ఆషాఢం:** రావలసిన డబ్బు చేతికి అందుతుంది. కొత్త పనులు ప్రారంభిస్తారు. ఆచితూచి నిర్ణయాలు తీసుకుంటారు. కీలక పరిస్థితుల్లో చాకచక్యంగా వ్యవహరిస్తారు. ఆరోగ్యం నిలకడగా ఉంటుంది.

**శ్రావణం:** వృత్తి, వ్యాపారాలు లాభసాటిగా కొనసాగుతాయి. ఆదాయం స్థిరంగా ఉంటూ, క్రమంగా పెరుగుతుంది. గతంలో నెలకొన్న సమస్యలు పరిష్కారం అవుతాయి. ఆరోగ్యంపై శ్రద్ధ చూపుతారు.

**భాద్రపదం:** ఈ మాసంలో గ్రహస్థితి అనుకూలంగా ఉంటుంది. విద్యార్థులు రాణిస్తారు. రావలసిన డబ్బు చేతికి అందుతుంది. కొత్త పరిచయాలతో కార్య సాఫల్యం ఉంటుంది. భవిష్యత్ ప్రణాళికలు రూపొందిస్తారు.

**ఆశ్వయుజం:** నిర్ణయాలు తీసుకోవడంలో దూకుడుగా వ్యవహరిస్తారు. వృత్తి, వ్యాపారాలు అభివృద్ధిపథంలో కొనసాగుతాయి. ఆరోగ్యం నిలకడగా ఉంటుంది. ఉత్సాహంతో పనులు చేస్తారు.

**కార్తికం:** కుటుంబంతో సంతోషంగా ఉంటారు. పెద్దల సహకారం లభిస్తుంది. ఉద్యోగులకు ఆఫీస్‌లో అనుకూల వాతావరణం ఉంటుంది. పదోన్నతి, స్థానచలనం ఉండవచ్చు. నలుగురికి సాయపడతారు.

**మార్గశిరం:** వృత్తి, వ్యాపారాలు లాభసాటిగా కొనసాగుతాయి. రావలసిన డబ్బు వస్తుంది. ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. ఉత్సాహంతో పనులు చేస్తారు. సంయమనంతో నిర్ణయాలు తీసుకుంటారు.

**పుష్యం:** ఈ నెలలో గ్రహస్థితి సానుకూలంగా ఉన్నది. ప్రారంభించిన పనులు నిరాటంకంగా పూర్తవుతాయి. నలుగురిలో పలుకుబడి పెరుగుతుంది. కోర్టు కేసులలో అనుకూల ఫలితాలు ఉంటాయి.

**మాఘం:** ప్రారంభించిన పనులు సకాలంలో పూర్తవుతాయి. సమయోచిత నిర్ణయాలు తీసుకొని సత్ఫలితాలను పొందుతారు. సహోద్యోగుల సహకారం లభిస్తుంది. ఇంట్లోకి కొత్త వస్తువులు కొనుగోలు చేస్తారు.

**ఫాల్గుణం:** పలుకుబడి పెరుగుతుంది. బంధుమిత్రులతో సఖ్యత నెలకొంటుంది. వ్యాపారంలో లాభాలు గడిస్తారు. అదృష్టం కలిసివస్తుంది. భవిష్యత్ ప్రణాళికలు అమలు చేయడంలో విజయం సాధిస్తారు.